క్లుప్తంగా

ప్రజల తరఫున పోరాడుతాం



ఇందల్వాయి: మండలంలో ప్రజా సమస్యలపైఐ పోరాడతామని, కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలు అమలయ్యేలా అధికార పక్షంపై ఒత్తిడి తెస్తామని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు బుధవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ రమేష్ నాయక్, వైస్ ఎంపీపీ అంజయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చెలివెరి దాసు, పులి శ్రీనివాస్, పాశం కుమార్, రఘు పాల్గొన్నారు.

సీపీఐ ఎమ్మెల్యేను కలిసిన నేతలు



ఖలీల్‌వాడి: జిల్లాకు చెందిన సీపీఐ నాయకులు బుధవారం సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్దుమ్ భవన్‌లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూణంనేని సాంబశివరావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై అసెంబ్లీలో గలమెత్తి సమస్యలు పరిష్కరిస్తానని సాంబశివరావు జిల్లా నాయకత్వానికి తెలిపారు. నాయకులు సుధాకర్, ఓమయ్య తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల సంబురాలు

ధర్పల్లి: పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడంతో బుధవారం మండలంలో కాంగ్రెస్ నాయకులు సంబురాలు నిర్వహించారు. టపాకాయలు కాల్చి స్వీట్లను పంచుకున్నారు. గురువారం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి మండలానికి చెందిన నాయకులు కార్యకర్తలు హైదరాబాద్ వెళ్తున్నట్లు తెలిపారు. మండలాధ్యక్షుడు ఆర్మూర్ బాలరాజ్, నాయకులు చేలిమెల నర్సయ్య, మనోహర్‌రెడ్డి, రాకేష్, భూమయ్య పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



నిజామాబాద్‌అర్బన్: సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. నగరంలోని పలు సంక్షేమ హాస్టళ్లను బుధవారం రాత్రి వారి పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మెటిక్, మెస్ చార్జీలను ప్రభుత్వం పెంచాలని అన్నారు. నాయకులు జన్నారపు రాజేశ్వర్, మనోజ్, వంశీ, రాజు పాల్గొన్నారు.







డిచ్‌పల్లిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు.. నగరంలో మాల మహానాడు ఆధ్వర్యంలో.. మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో



ధర్మారం(ఎం)లో గ్రామంలో..

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

సాక్షి నెట్‌వర్క్, నిజామాబాద్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో దళిత, ప్రజా సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు బుధవారం భారత రాజ్యాంగ నిర్మాత డా బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతోపాటు అన్ని మండలాలు, గ్రామాల్లో అంబేడ్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. అంబేడ్కర్ తన జీవితాంతం పోరాటం చేసి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు అధికారంలోకి రావాలని కృషిచేశారన్నారు. అణగారిన వర్గాలకు రాజ్యాధికారానికి కావాల్సిన అన్ని ఆయుధాలను భారత రాజ్యాంగ ద్వారా అందించిన మహనీయులుఅన్నారు. దళితులందరూ ఐకమత్యంగా ఉండి, తమ హక్కుల కోసం పోరాడాలని కోరారు. మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గైని గంగారాం, జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్ కుమార్, జిల్లా మాల మహానాడు ఉపాధ్యక్షుడు బత్తుల కిష్టయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్రాములు, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుమన్ మహారాజ్ , ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రామచందర్ గైక్వాడ్, టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, బీఆర్ఎస్ నాయకులు మల్యాల గోవర్ధన్, సీపీఎం నాయకులు, దళిత సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



నగరంలోని టీఎన్‌జీవో కార్యాలయంలో నివాళులు అర్పిస్తున్న సంఘ ప్రతినిధులు



సీపీఎం ఆధ్వర్యంలో..



ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో..



కంజర్‌లో అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో..



సిరికొండలో జాగృతి ఆధ్వర్యంలో..

అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ కృషి



బీజేపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా

సుభాష్‌నగర్: అంటరానితనం, కుల వివక్షతకు వ్యతిరేకంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పోరాడారని, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం నగరంలోని పులాంగ్ చౌరస్తాలో ఆయన అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అంతకుముందు నగరంలోని బీజేపీ కార్యాలయంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బీఆర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ధన్‌పాల్ ముఖ్యఅతిథిగా హాజరై అంబేడ్కర్ చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేడ్కర్ భారత రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి అని, ఆ మహనీయుడి స్ఫూర్తితోనే బీజేపీ పని చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాల నాయకులకు మంత్రులుగా ప్రధాని మోదీ అవకాశం కల్పించారని పేర్కొన్నారు. నాయకులు, కార్పొరేటర్లు పడిగెల వెంకటేష్, నాగోళ్ల లక్ష్మీనారాయణ, గోపిడి స్రవంతిరెడ్డి, దాసరపు కుమార్, ఎడ్ల బాలకిషన్, మాస్టర్ శంకర్, ఎర్రం సుధీర్, పంచరెడ్డి శ్రీధర్, ఇల్లెందుల ప్రభాకర్, ఇప్పకాయల కిషోర్, మాదాసు స్వామి యాదవ్, భరత్ భూషణ్, కిషన్, పుట్ట వీరేందర్, గడ్డం రాజు, పవన్, ఆనంద్, రాజేందర్, కొత్త వేణు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

డిచ్‌పల్లి: మండలంలోని మిట్టాపల్లి జెడ్పీహెచ్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ బేస్ బాల్ పోటీలకు ఎంపికై నట్లు హెచ్‌ఎం సుశీల్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఎంపికైన విద్యార్థులు బుధవారం ఆయన అభినందించారు. ఇటీవల నిర్వహించిన ఎంపిక పోటీల్లో పాఠశాల విద్యార్థులు అండర్ -14 బాలుర విభాగంలో మెండే రాహుల్ (8వ తరగతి), బాలికల విభాగంలో గుండా స్నేహ (7వ తరగతి) ప్రతిభచూపి జిల్లా జట్టుకు ఎంపికయ్యారన్నారు. రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 8నుంచి 9వరకు మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో జరగనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు రాఘవేందర్ రావు, పోశెట్టి, బాల్‌రాజ్, నిరంజన్, శ్రీధర్ చారి, సురేష్ బాబు, గంగా మోహన్ ఉన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

బీసీ కులగణన చేపట్టాలి



ఖలీల్‌వాడి: ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల కంటే అత్యంత కీలకమైన వాగ్దానం బీసీ కులాల జనగణన చేయాలని బీఎల్ఎఫ్ చైర్మన్ నల్లా సూర్య ప్రకాష్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్‌లో బుధవారం నిర్వహించిన అంబేడ్కర్ వర్ధంతి సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఎల్ఎఫ్ చైర్మన్ నల్లా సూర్యప్రకాష్ అభినందనలు తెలిపారు. దండి వెంకట్, సిద్దిరాములు, సబ్బునిలత, మారోజు సునీల్ కుమార్, పాండురంగచారి, మధు, నాయకులు అబ్బగోని అశోక్‌గౌడ్, దండు జ్యోతి, గీతాంజలి పాల్గొన్నారు.

ప్రజల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



ఖలీల్‌వాడి: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా అధికార కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పార్టీ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు యాదగిరి అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ అవినీతికి, కుటుంబ పాలనకు ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. నగరంలోని జిల్లా కాంగ్రెస్ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రకటించినందుకు సోనియాగాంధీ,మల్లికార్జున్‌ఖర్గే, రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలిపారు. రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యేలుగా గెలుపొందిన సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. తారచంద్ నాయక్, రవినాయక్, శ్రీనునాయక్, వెంకట్రారాం నాయక్, సురేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

8న మండల పరిషత్ సమావేశం

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 8న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సంతోష్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ గౌతమి అధ్యక్షతన నిర్వహించనున్న సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, సొసైటీ చైర్మన్‌లతోపాటు వివిధ శాఖల అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు. సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని, సమయ పాలన పాటించాలని ఆయన సూచించారు.

ప్రజా తీర్పును గౌరవిస్తాం

నిజామాబాద్‌నాగారం: ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తామని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొమ్మిదిన్నర సంవత్సరాలు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా ప్రజలు నాకు అవకాశం కల్పించారన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ఎక్కువ సమయం అభివృద్ధి పనులకు కేటాయించానన్నారు. అర్హులైనవారందరికీ సంక్షేమ పథకాలు అందించానన్నారు. అధికార పార్టీ నాయకులు కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. సేవ చేయాలనే సంకల్పం ముందు ఎటువంటి పదవి అవసరం లేదు. నిజామాబాద్ ప్రజలకు ఎటువంటి ఆపద వచ్చిన సోదరుడిలా అండగా ఉంటానన్నారు. ఎన్నికల్లో ఓట్లు వేసిన వారికి, ఓట్లు వేయని వారికి ధన్యవాదాలు తెలిపారు. మేయర్ దండు నీతూకిరణ్, రెడ్కో మాజీ చైర్మన్ అలీం, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మీర్ మాజాజ్ అలీ, నవీద్ ఇక్బల్, సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, సిర్ప రాజు, యెనుగందుల మురళి, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా

నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు

నిజామాబాద్‌అర్బన్: రాష్ట్రంలో నూతన ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి, ఎమ్మెల్యేలకు జిల్లా పీఆర్టీయూ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని సంఘ భవనంలో బుధవారం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా రాష్ట్ర నాయకత్వం చొరవ చూపాలన్నారు. నాయకులు వెంకటేశ్వర్‌గౌడ్, లక్ష్మన్‌పటేల్, లక్ష్మన్, రచ్చ మురళి పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,900	వెండి (కిలో)	78,000
22 క్యారెట్స్	58,000		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్సెడ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	15	25	గాజరుగడ్డ	40	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	30	50
జీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	15	30
బీర్నిసుకాయ	40	60	గోజిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	15	30
వంకాయ	15	30	బీట్‌రూట్	30	60
పాలకూర	30	50	కరివేపాకు	60	80
మెంతికూర	30	50	చామగడ్డ	30	50
కొత్తిమీర	15	30	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2	యానిమల్(తెలుగు)-12.00,6.40 హాయ్‌నాన్న(తెలుగు)-3.45 యానిమల్(హిందీ)=10.30
స్క్రీన్-3	హాయ్ నాన్న(తెలుగు)-10.05,1.00, 7.45, 10.40 యానిమల్(హిందీ)- 4.00

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	హాయ్ నాన్న(తెలుగు)- 9.45,1.00 4.15,7.30,10.45
స్క్రీన్-2	-యానిమల్(హిందీ)-10.00,2.00 6.00,10.00
స్క్రీన్-3	సామ్ బహదూర్(హిందీ)-12.40 ,3.50, 7.00 ,10.10
స్క్రీన్-4	యానిమల్(తెలుగు)-10.30,2.30, 6.30,10.30
దేవి	హాయ్ నాన్న(తెలుగు)
నటరాజ్	అథర్వ(తెలుగు)
లలితామహల్	యానిమల్(తెలుగు)
విజయ్	యానిమల్(హిందీ)

లక్ష్యంమేరకు మొక్కలు పెంచాలి

మోపాల్: మండలంలోని అన్ని గ్రామాల్లో వచ్చే ఏడాది లక్ష్యం మేరకు నాణ్యమైన మొక్కలు పెంచాలని ఎంపీడీవో లింగం నాయక్ సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా లింగంనాయక్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో 10వేలు, మండలంలో 2.10లక్షల మొక్కలు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలని, మట్టి, బ్యాగులు, అవసరమైన మొక్కల విత్తనాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. నర్సరీల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏపీవో సునీత, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టీఏలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

కమ్మర్‌పల్లి: మండలంలోని ఉప్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న జెల్ల సాగరిక రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ మధురిమ తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 8 నుంచి 10వ తేదీ వ రకు మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న పోటీల్లో సాగరిక పాల్గొంటుందన్నారు. సాగరికను సిబ్బంది బుధవారం అభినందించారు.